PRGI Reg No -“APTEL/26/A1193

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి...
శుభోదయ
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 72, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, శనివారం - 02 - మే - 2026 , వెల రూ.5/-



## జబల్‌పూర్ బార్గి డ్యామ్‌లో పడవ బోల్తా, 9 మంది మృతి

- తల్లి కౌగిట్లోనే ప్రాణాలు విడిచిన చిన్నారి.. కన్నీరు పెట్టిస్తున్న జబల్‌పూర్ ఘటన
- తుపాను కారణంగా అదుపుతప్పి నీట మునిగిన బోటు
- తల్లి కౌగిలిలోనే ప్రాణాలు విడిచిన నాలుగేళ్ల చిన్నారి
- హృదయ విదారక దృశ్యం చూసి కన్నీళ్లు పెట్టుకున్న మంత్రి

# ఎమ్మెల్యేల కంటే ప్రజలే ముఖ్యం..

## 22 నెలల్లో రూ.63 వేల కోట్లు పెన్షన్లకు ఖర్చు చేశాం

- ★మేడే సందర్భంగా పమిడిముక్కలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- ★కార్మికుల కోసం రాష్ట్రంలో 15 చోట్ల వసతులతో కూడిన లేబర్ అడ్డాలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటన
- ★గత 22 నెలల్లోనే పింఛన్ల కోసం రూ.63 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని వెల్లడి
- ★పునరుద్ధరించిన కార్మిక సంక్షేమ పథకాలు, కొత్త ఈఎస్ఐ ఆసుపత్రుల నిర్మాణంపై హామీ
- ★ప్రజలతోనే తన నిబద్ధత అని, ఎమ్మెల్యేల పనితీరును సమీక్షిస్తానని స్పష్టీకరణ



అమరావతి: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా సీఎం చంద్రబాబు కార్మికులకు అండగా నిలుస్తూ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 15 ముఖ్య ప్రాంతాల్లో కార్మికుల కోసం ప్రత్యేకంగా 'లేబర్ అడ్డాలు' ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గంలోని పమిడిముక్కలలో

## ఈ ఒక్క ఏడాదే రూ.2 లక్షల కోట్ల కొత్త ఆస్తులు

### ఈ ఏడాది కొత్తగా రూ.2 లక్షల కోట్ల విలువైన ఆస్తుల సమీకరణ




అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ సంచలన ప్రకటన

35 ఏళ్లలో సాధించిన వృద్ధిని ఈ ఒక్క ఏడాదే అందుకుంటామని వెల్లడి



## విశాఖ స్టీల్ ప్రైవేటీకరణను ఆపి రూ.11 వేల కోట్లు ఇప్పించడం చంద్రబాబు ఘనత

- “దటీజ్ చంద్రబాబు”.. సీఎం విందులో మంత్రుల ఆసక్తికర వ్యాఖ్యలు
- బిజినెస్ రిఫార్మర్ అవార్డు వేళ ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు ఆత్మీయ విందు
- పరిశ్రమల గ్రౌండింగ్ వరకు విశ్రమించవద్దని చంద్రబాబు చెబుతారన్న మంత్రి టీజీ భరత్
- పట్టిసీమను విమర్శించిన వారికి రూ.50 వేల కోట్ల సంపదతో సమాధానమిచ్చారన్న నిమ్మల

అమరావతి: ‘బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2025’ అవార్డు అందుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, వివిధ శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులకు ఆత్మీయ విందు ఇచ్చారు. మిగతా.. 2లో

# కార్మికుల సంక్షేమం రేవంత్ రెడ్డికి పట్టడం లేదు

## ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన మేడే గిఫ్ట్ ఇదే

- ★రాహుల్ గాంధీ ఆటో ఎక్కితే, ఆ డ్రైవర్ తన రెండు ఆటోలు అమ్ముకున్నాడు
- ★ఎన్నికలు పూర్తికాగానే పెట్రోల్, గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడం అలవాటుగా మారింది
- ★రూపాయి పాతాళానికి పడిపోతుంటే, సిలిండర్ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి



హైదరాబాద్: ఎన్నికలు పూర్తికాగానే పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి అలవాటుగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. 80 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా కమర్షియల్ సిలిండర్ గ్యాస్ ధరలు పెరిగాయని మిగతా.. 2లో




## మూడు నెలల కాలంలో 81 శాతం పెరిగింది

- రూ.993 పెరిగిన వాణిజ్య సిలిండర్ ధర.. తీవ్రంగా స్పందించిన రాహుల్ గాంధీ
- ఈ ధర పెంపు ఎన్నికల బిల్లు అని చురక
- రూ.993 పెరగడమంటే ఒకరోజులో నమోదైన అత్యధిక పెరుగుదల అన్న రాహుల్ గాంధీ



## డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్

### సాదరంగా స్వాగతం పలికిన ఉన్నతాధికారులు

### క్షేత్ర స్థాయి నుంచి అత్యున్నత స్థాయి వరకు విశేష అనుభవం ఉన్న అధికారి ఆనంద్

హైదరాబాద్: రాష్ట్ర నూతన డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని మిగతా.. 2లో

## సిద్ధరామయ్య సీఎంగా కొనసాగుతారు

### కర్ణాటక ముఖ్యమంత్రి మార్పుపై మరోసారి స్పందించిన మల్లికార్జున ఖర్గే




పార్టీ అధిష్ఠానం కూడా త్వరలో ఈ అంశంపై చర్చిస్తుందన్న ఖర్గే

తాను సీఎం కావడానికి ఆ కుర్చీ ఖాళీగా లేదని వ్యాఖ్య

## రాజకీయాలకు అతీతంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దడమే లక్ష్యం

### రాజకీయాలకు దూరం.. మహనీయులకు దగ్గర

- విద్యాశాఖలో లోకేశ్ మార్క్.. ఫొటోల్లేకుండానే విద్యార్థుల ఫలితాల ప్రకటన
- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఫలితాలతో వినూత్న ప్రచారానికి శ్రీకారం
- సీఎం, మంత్రి ఫొటోలు లేకుండా విద్యార్థుల ఫొటోలతోనే పేపర్ ప్రకటనలు
- ప్రభుత్వ పథకాలకు డొక్కా సీతమ్మ, సర్వేపల్లి వంటి మహనీయుల పేర్లు
- స్కూల్ వస్తువులపై నేతల ఫొటోలు, పార్టీ రంగులు ఉండవన్న మంత్రి



అమరావతి: ఏపీ విద్యావ్యవస్థలో నూతన శకానికి నాంది పలుకుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పాఠశాలల ప్రతిభను చాటిచెబుతూ, మిగతా.. 2లో

## దేశంలో కొత్త శకం.. ఇక టోల్ ప్లాజాలో ఆగక్కర్లేదు!

- దేశంలో తొలి బారియర్-ఫ్రీ టోల్ ప్లాజా ప్రారంభం
- సూరత్ సమీపంలో ఆగకుండానే టోల్ చెల్లించే విధానం
- ఫాస్ట్‌ట్యాగ్, నంబర్ ప్లేట్ రీడింగ్ ద్వారా ఆటోమేటిక్‌గా వసూలు
- 2026 చివరి నాటికి దేశవ్యాప్తంగా అమలుకు కేంద్రం ప్రణాళిక
- ట్రాఫిక్ రద్దీకి చెక్, భారీగా ఇంధనం ఆదా అయ్యే అవకాశం



ఢిల్లీ: దేశంలో టోల్ వసూళ్ల విధానంలో ఒక విప్లవాత్మక మార్పునకు శ్రీకారం చుట్టారు. వాహనాలు టోల్ ప్లాజాల వద్ద ఆగకుండానే ప్రయాణించేందుకు వీలు కల్పించే భారతదేశపు మొట్టమొదటి బారియర్-ఫ్రీ టోల్ ప్లాజా కార్యకలాపాలు ప్రారంభించింది. ముంబై-ఢిల్లీ జాతీయ రహదారి మిగతా.. 2లో

## తెలుగు రాష్ట్రాలకు ఐఎండీ బిగ్ అలర్ట్

### ఇరు రాష్ట్రాల ప్రజలు ఉక్కిరి బిక్కిరి

- ద్రోణి ప్రభావంతో.. అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం
- బలమైన ఈదురు గాలులు సహా పిడుగులతో కూడిన జల్లులు కురుస్తాయి
- తెలంగాణ, ఏపీలో పలు జిల్లాల్లో ఇప్పటికే గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు




హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. అదే సమయంలో ద్రోణి ప్రభావంతో అక్కడక్కడా వర్షాలు పడుతున్నాయి. ఈ భిన్నవాతావరణంలో ఇరు రాష్ట్రాల ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. అకాల వర్షాలతో రైతులూ పంట నష్టపోతున్నారు. ఈ లోపు వాతావరణ శాఖ ఇరు రాష్ట్రాలను మిగతా.. 2లో

### ఒకవైపు గ్యాస్ కొరత... మరోవైపు పెట్రోల్ బాదుడు...




## పాక్‌లో ప్రజల కష్టాలు

- పాకిస్థాన్‌లో భారీగా పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు
- లీటర్ డీజిల్‌పై 19.39, పెట్రోల్‌పై 6.51 పాక్ రూపాయల పెంపు
- వ్యవసాయ, రవాణా రంగాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం

# కార్మికుల చెమటచుక్కే 'మేడే'

డి.రమాదేవి. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి.




బాపట్ల నేటి శుభోదయమే 1 :మే డే వ్రరన్కరించుకొని బాపట్ల పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో పలుచోట్ల జెండా ఆవిష్కరణలు జరిపిన అనంతరం కార్మికులతో అగ్రికల్చర్ కాలేజీ వద్ద నుండి పాత బస్టాండ్ వరకు వివిధ రంగాల కార్మికులతో ర్యాలీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ......ప్రపంచ దేశాల ప్రగతిచక్రం ఆగకుండా తిరుగుతోందంటే దానికి ప్రధాన కారణం కార్మికుల కష్టార్జితమే.నాగరికత పుట్టినప్పటి నుంచి నేటి ఆధునికత సాంకేతిక యుగం వరకు సమాజ సౌభాగ్యానికి పునాది వేసింది కార్మికుడి చెమటచుక్కే.ప్రతి ఏడాది మే ఒకటిన జరుపుకునే మేడే ఒక పండగ కాదు,అది శ్రమజీవుల ఆత్మగౌరవానికి ప్రతీక.ఎనిమిది గంటల పనిదినం కోసం,కనీస హక్కుల కోసం చికాగో వీధుల్లో కార్మికులు చిందించిన రక్తమే 'మేడే'.అయితే ఈ కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో,సంఘటనకో ముడిపెట్టలేం అన్నారు.కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం డిమాండ్‌తో 1886,మే1న నలభై వేల మంది కార్మికులు నిరసన చేపట్టారు.దానికి మద్దతుగా నాలుగు రోజుల తర్వాత చికాగోలోని హే మార్కెట్‌లో లక్షలాదిమంది ప్రదర్శన నిర్వహించారు.ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో ఎనిమిది మంది కార్మికులు చనిపోయారు,నలభై మంది గాయపడ్డారు.అనంతరం 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలు,నిరసన ప్రదర్శనలు ఊపందుకున్నాయి.ఆ క్రమంలో చికాగోలో జరిగిన కార్మిక ప్రదర్శనలో చనిపోయిన వారి నెత్తురుతో నిండిన గుడ్డను ఎర్రజెండాగా లేవనెత్తి మే ఒకటిని కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు.తర్వాతి కాలంలో ప్రపంచ వ్యాప్తంగా మే డే స్వరూపం మారుతూ వచ్చింది.అనేక దేశాల్లో ఆ రోజున పోరాటాలు,నిరసన ప్రదర్శనలు చేపట్టడం మొదలైంది.మన దేశంలో చికాగో సంఘటన కంటే ముందే కలకత్తాలో కార్మికులు నిర్ణీత పని గంటల కోసం హౌరా రైల్వేస్టేషన్‌లో అధికారులు ఎన్ని గంటలు పనిచేస్తారో మేము కూడా అన్ని గంటలే పని చేస్తామనే డిమాండ్‌తో 1862లోనే సమ్మె చేశారు.అయితే ఆ సమ్మె విస్తృత స్థాయిలో ప్రజా పోరుగా మారలేదు.1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడిన తర్వాత కార్మిక వర్గంలో చైతన్యం పెరగడం వల్ల మన దేశంలో 1923లో మొదటిసారి మే డే ను పాటించారు.అప్పటి నుంచి దేశంలో మే డేని పాటిస్తున్నారు.1985 తర్వాత చోటుచేసుకున్న ప్రయివేటైజేషన్,లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల కార్మిక చట్టాలు అంతగా అమలుకు నోచుకోవడం లేదు.కార్మికుల పని వాతావరణంతో పాటు వేతనాలు మెరుగవ్వాలన్నది చాలా కాలంగా కార్మిక సంఘాల ప్రధాన డిమాండ్‌గా మారింది అన్నారు.ఈనాడు మార్కెట్ శక్తులు ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం ఉంటే అక్కడ కంపెనీలు పెడుతున్నాయి.ప్రాణాలను ఫణంగా పెట్టి నాటి కార్మికవర్గ పోరాటాలు సాధించిన ఫలాలను ఇప్పుడు మనం అనుభవిస్తున్నప్పటికీ, గత పరిస్థితులు పునరావతం కాకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు కేంద్రంలో మోడీ బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన 10 గంటల పని విధానాన్ని కార్మిక వర్గం ముక్తకంఠంతో తిప్పి కొట్టాలని అన్నార. కేంద్రంలో ఉన్న బిజెపి అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు రాష్ట్రంలో ఉన్న టిడిపి జనసేన కూటమి వత్తాసు పలుకుతూ కార్మిక హక్కులు హరించి నాలుగు లేబర్ కోడ్ తీసుకొచ్చి కార్మికులు రైతుల పట్ల వెట్టిచాకిరి విధానం తీసుకొచ్చే విధానాలను అనుసరిస్తున్నారని అన్నారు.కార్మికులు ఐక్య ఉద్యమాలతో తిప్పుకొట్టాలని పిలుపునిచ్చారు కార్మికుల ఐక్యమత్యమే కార్మిక ఉద్యమాలకు బలమని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల జిల్లా నాయకులు సి.హెచ్.గంగయ్య,బి.తిరుమలరెడ్డి, యం.బుచ్చిరాజు,సిహెచ్.బాబు, చిన్న,బ్రహ్మం,శ్రీనివాస్,రామకృష్ణ,కె. శరత్,కిరణ్ కార్మికులు పాల్గొన్నారు

## ఎన్సిసి క్యాడేట్స్ కు బాపట్ల ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించిన క్రైమ్ డిఎస్పి జగదీష్ నాయక్




బాపట్ల నేటి శుభోదయమే 1 : బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటుచేసిన యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ లో భాగంగా శుక్రవారం బాపట్ల ఈగల్ టీం ఆధ్వర్యంలో బాపట్ల క్రైమ్ డిఎస్పి జగదీష్ నాయక్ ఎన్సిసి క్యాడేట్స్ కు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ జగదీష్ నాయక్ మాట్లాడుతూ ఎన్సిసి లో చేరడం వలన నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవచ్చని తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించాలని గుర్తు తెలియని వారు ఎవరైనా మీకు చాక్లెట్లు ఇచ్చిన తీసుకోకూడదని తెలిపారు. మాదకద్రవ్యాలు మీ జీవితం నాశనం చేస్తాయని బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాల్సిన మీరు ఈ మాదకద్రవ్యాలు తీసుకోవడం వలన జీవితం నాశనం అయ్యి జైలుకు వెళ్లే పరిస్థ...

## కనుల పండువగా శ్రీ క్షీర భావనారాయణ స్వామి వారి దివ్య రథోత్సవం- పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ, యంపి, ఎమ్మెల్యే

భక్తిపారవశ్యంలో భావపురి: ఘనంగా క్షీర భావనారాయణ స్వామి రథోత్సవం



బాపట్ల నేటి శుభోదయమే 1 : బాపట్ల పట్టణంలోని అతి ప్రాచీన పుణ్యక్షేత్రం శ్రీమతసుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావనారాయణ స్వామి వారి 1433వ నవాహ్నిక బ్రహ్మోత్సవాలు భాగంగా ప్రధాన ఘట్టమైన దివ్య రథోత్సవ మహోత్సవం శుక్రవారం భక్తుల జయజయధ్వానాల మధ్య కోలాహలంగా జరుగుతోంది.ఈ పవిత్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్ మరియు స్థానిక శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు,యం పి. తెన్నేటి కృష్ణ ప్రసాద్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులతో కలిసి స్వామివారి దివ్య రథాన్ని లాగి రథోత్సవాన్ని ప్రారంభించారు. జిల్లా ఉన్నతాధికారులు మరియు ఎమ్మెల్యే గారు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.రథోత్సవాన్ని తిలకించేందుకు బాపట్ల పరిసర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఎస్పీ గారి ఆధ్వర్యంలో పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించగా, మున్సిపల్ అధికారులు భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పించారు. భావపురి పట్టణం గోవిందా.. నారాయణ స్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో భాజపా జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్, వైయస్సార్సీపి సమన్వయకర్త కోన రఘుపతి, జనసేన సమన్వయకర్త నామన వెంకట శివ నారాయణ, వేగేశన రాకేష్ వర్మ, ముప్పలనేని సుశాంత్,ఆలయ అధికారులు, అర్చకులు, స్థానిక నాయకులు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.



# భావదేవుని ఆశీస్సులు భక్తులందరూ పొందాలి

భావ దేవుని సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన అన్నం సతీష్

స్వామివారి కళ్యాణం..భక్తులకు అన్న సంతర్పణం

స్వామివారి ఆశీస్సులతోనే అన్నసంతర్పణ చేస్తున్న అన్నం సతీష్



బాపట్ల నేటి శుభోదయమే 1 బాపట్ల:శ్రీ మత్సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావనారాయణ స్వామివారి దివ్య ఆశీస్సులు భక్తులందరూ పొందాలని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు మాజీ శాసనమండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు.శ్రీ మత్సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావనారాయణ స్వామివారి 1433వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణం అనంతరం దేవస్థానంలో స్వామివారికి అన్నం సతీష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ సోమేశ్వర స్వామి వారి దేవస్థానం వద్దా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఏర్పాటుచేసిన అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా స్వామివారి నగరోత్సవం రోజున కళ్యాణం అయిన తర్వాత వేలాదిమంది భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని తన వ్యక్తిగత నిధులతో అనేకమంది సేవకులతో నిర్వహిస్తున్నానని అదే విధంగా ఈ సంవత్సరం కూడా 15 వేల మంది భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. మన ఇంట్లో ఒక శుభకార్యం జరిగితే ఏ విధంగా బంధువులను తెలిసిన వారిని పిలిచి భోజనాలు ఏర్పాటు చేసుకుంటామో అదే రీతిలో బాపట్లకు ఇలా కోల్పు అయినా



రాజ్యలక్ష్మి సమేత క్షీర భావనారాయణ స్వామివారి కల్యాణ మహోత్సవం అనంతరం కొన్ని వేలాది మంది భక్తులకు భోజనాలు పెడుతున్నామన్నారు. ఆ స్వామివారి కల్యాణ మహోత్సవం అయిన తర్వాత భక్తులకు అన్నసంతర్పణ చేసే అదృష్టం ఆ స్వామి వారు తనకు కల్పించారని ఆనందం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ప్రతి సంవత్సరం ఇలాగే అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆ స్వామి వారు ఎల్లప్పుడూ తనకు ఆ శక్తి అందించేలా ఆశీర్వదించాలని కోరారు. స్వామివారి రథోత్సవ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి దర్శనాన్ని పొందుతున్నారని వివిధ శాఖల అధికారుల సమన్వయంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రతా చర్యలు తీసుకోవడం సంతోషనీయమన్నారు.అయన వెంట బిజెపి,వైసిపి,టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పేదల ముంగిటకే 'ఎన్టీఆర్ భరోసా': బాపట్లలో పింఛన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు



బాపట్ల నేటి శుభోదయమే 1 :రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తోందని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు. శుక్రవారం బాపట్ల పట్టణంలోని 9వ వార్డు, మూర్తి రక్షణ నగర్ పరిధిలో జరిగిన 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి, ఆప్యాయంగా పలకరించి వారికి పెన్షన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:- గతంలో పింఛన్ కోసం వృద్ధులు, దివ్యాంగులు పడ్డ కష్టాలను తొలగించి, నేడు గౌరవప్రదంగా ఇంటి వద్దకే రూ. 4,000 పింఛన్ అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి, పవన్ కళ్యాణ్ గారి మద్దతుతో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు తీస్తున్నాయని, ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడటమే ఈ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి , బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాశ్ నారాయణ,బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, కూటమి కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమ ముంగిటకే వచ్చి పెన్షన్ అందించిన ఎమ్మెల్యే గారికి మరియు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వానికి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇందుకూరుపేటలో నూతన డి.ఆర్ డిపో ప్రారంభం



నేటి శుభోదయం దేవీపట్నం దేవిపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన డి.ఆర్ డిపో శుక్రవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ప్రారంబించారు . రిబ్బన్ కత్తిరించి నూతన భవనం ను ప్రారంభించారు.అనంతరం చంటిబాబు మాట్లాడుతూ, స్థానిక ప్రజల సౌకర్యార్థం నిత్యావసర సరుకులు అందుబాటులోకి తీసుకురావడం శుభ పరిణామం అని ఇంత వరకు పరాయి పంచన ఉన్న డి ఆర్ డిపో సొంత భవనంలోకి అడుగు పెట్టడం సంతోష కరమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకులు సకాలంలో అందేలా చూడాలని డి ఆర్ డిపో సేల్స్ మెన్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మాగాకు బాబురావు, క్లస్టర్ ఇంచార్జ్ ముచ్చు వీర వెంకట సత్యనారాయణ, నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు రేలంగి రాంబాబు, ఐ టీడీపీ ప్రధాన కార్యదర్శి కుటుంబ రెడ్డి, ప్రచార కార్యదర్శి పేరు గని ఏసు, భూత్ ఇంచార్జ్ పుట్టపల్లి మల్లేశ్వరరావు, మాజీ ఎంపిటిసి చారపు రాంబాబు, కొత్తపల్లి సత్యనారాయణ, డీలర్ తమ్మి రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు

## వైశాఖ పౌర్ణమి సందర్బంగా ఇంద్రకీలాద్రి చుట్టు గిరి ప్రదక్షిణ



విజయవాడ, మే 1 (నేటి శుభోదయ):- శ్రీ దుర్గా మల్లేశ్వరులు, శ్రీ విఘ్నేశ్వరుడు, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి, శ్రీ ఆంజనేయస్వామి వంటి సకల దేవతలు కొలువైన ఇంద్రకీలాద్రి చుట్టూ గిరి ప్రదక్షిణ చేయడం వలన కోరిన కోరికలు తీరుతాయని ప్రతీతి. పౌర్ణమి రోజున సకల దేవతలు కొలువైన ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ చేయడం మరింత శ్రేష్టమని పండితుల ఉవాచ. శుక్రవారం ఉదయం వైశాఖ పౌర్ణమి సందర్బంగా ఘాట్ రోడ్డు ఎంట్రెన్స్ వద్ద ఉన్న శ్రీ కామధేను అమ్మవారి సన్నిధి నుండి ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ వైభవముగా ప్రారంభం అయింది.ఆలయ ఈ.ఓ వి. కె. శీనానాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేవస్థానం ముఖ్య అర్చకులు ఆర్. శ్రీనివాసశాస్త్రి తదితరులు పూజా కార్యక్రమం నిర్వహించారు. సంప్రదాయ తప్పెట్లు, కోలాట నృత్యప్రదర్శనలు, భజన సంకీర్తనా గానం వంటి కళా బృందాల కళా ప్రదర్శనలు, మంగళవాయిద్యముల, వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ గిరి ప్రదక్షిణ కార్యక్రమం వైభవంగా సాగింది. ఘాట్ రోడ్ శ్రీ అమ్మవారి గుడి, కుమ్మరిపాలెం సెంటర్, విద్యాధరపురం, పాలప్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, బ్రాహ్మణవీధి నుండి తిరిగి ఇంద్రకీలాద్రి వరకు గిరిప్రదక్షిణ కొనసాగింది. శ్రీ దుర్గా మల్లేశ్వరులు కొలువైన వాహనం ముందు రహదారులను వివిధ ప్రాంతాల్లో స్థానిక మహిళలు పసుపు నీళ్లతో శుద్ధి చేసి, హారతులు, కొబ్బరికాయలు సమర్పించి, జయ జయద్వానాలు చేశారు. గిరి ప్రదక్షిణ మార్గమంతా భక్తులకు శ్రీ అమ్మవారి కుంకుమ, ప్రసాదంను భక్తులకు దేవస్థానం వారు అందజేయడమైనది. వేలాది మంది భక్తులు విశేషముగా ఈ కార్యక్రమంలో పాల్గొని, అమ్మవారిని స్వామివారిని దర్శించుకున్నారు.

# బేతాళుని కాళ్లపై

ఒక చెట్టు మీద
పది కాకులున్నాయి
తుపాకీతో
ఒక కాకిని పేల్చివేస్తే
ఇంకెన్ని కాకులుంటాయి
ఇది బ్యాంకు వాని ప్రశ్న

ఆదానీలు
అంబానీలు
బ్యాంకుల
అప్పులెగ్గొట్టి
పారిపోయినప్పుడు
ఆ కాకులు మాత్రం
ఎందుకుంటాయి
ఇది ప్రజల సందేహం

సోదరి తనువు చాలించింది
ఆమె బ్యాంకు ఎకౌంటులోని
డబ్బులను తనకివ్వాలని
ప్రాధేయపూర్వకంగా
వినయపూర్వకంగా
బ్యాంకర్ ను వేడుకున్నాడు
ఓ అమాయకుడైన ఆదివాసీ

బ్యాంకర్ కసురుకున్నాడు
విసురుకున్నాడు
కళ్ళు చిట్లించి
చిరాకుగా పరాకుగా
నీ అక్క చచ్చిందో బతికిందో
నాకనవసరం
చస్తే రుజువు తీసుకురా
నీ అక్క డబ్బులు
నీ మొఖాన కొడతానన్నాడు

అంతే విసురుగా
ఆ ఆదివాసీ
పట్టువదలని విక్రమార్కుడిగా
మారిపోయాడు
చక చకా బయలుదేరాడు
అక్క సమాధిని తవ్వాడు
సోదరి అస్తిపంజరాన్ని
భుజంపై వేసుకున్నాడు

బేతాళుడు ఆవహించిన శవాన్ని
విక్రమార్కుడు భుజంపై వేసుకోగా
ఈ ఆదివాసి జీతూ ముండా
సోదరి అస్తిపంజరాన్ని భుజంపై వేసుకొని
గ్రామీణ బ్యాంకుకు బయలుదేరాడు

ఇదిగో తన సోదరి
అస్తిపంజరమంటూ
బ్యాంకర్ ముందు
అస్తిపంజర సాక్ష్యాన్ని ప్రవేశపెట్టాడు

బ్యాంకర్ కు
ముచ్చెమటలు పట్టాయి
గడగడా ఒణికిపోయాడు
ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని
అస్తిపంజరాన్ని ఆవహించిన
బేతాళుని కాళ్లపై పడ్డాడు
నా తలను మాత్రం
వెయ్యి ముక్కలు చేయవద్దంటూ
వేడుకుని ప్రాధేయపడుతూ
మొరపెట్టుకున్నాడు

-- కట్టెకోల చిన నరసయ్య
9951260316

(ఒడిస్సా రాష్ట్రం కియోంజర్ జిల్లా దియానాభి గ్రామానికి చెందిన జీతూముండా తన సోదరి అస్తిపంజరంతో మల్లిపాసిలోని ఒడిస్సా గ్రామీణ బ్యాంకుకు వెళ్లిన సంఘటనకు స్పందనగా...)

## ఇంద్రకీలాద్రిపై ఆధ్యాత్మిక శోభ.. భక్తులను మంత్రముగ్ధులను చేసిన భరతనాట్య ప్రదర్శన




విజయవాడ, మే 1 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో సాంస్కృతిక సేవలు వెల్లివిరిశాయి. బెంగళూరుకు చెందిన ప్రముఖ నృత్య సంస్థ 'వైష్ణవి నాట్యశాల' వారి ఆధ్వర్యంలో నిర్వహించిన భరతనృత్యం కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఈ నృత్య ప్రదర్శన కనువిందు చేసింది.శాస్త్రీయ నృత్య వైభవం: ప్రముఖ నృత్య గురువు డి. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నాట్యశాల విద్యార్థులు ప్రదర్శించిన భరతనాట్యం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. సంప్రదాయబద్ధమైన కీర్తనలకు అనుగుణంగా కళాకారులు చేసిన అభినయం, ముద్రలు, పదఘట్టనలు ప్రేక్షకులను ఆధ్యాత్మిక లోకంలోకి తీసుకెళ్లాయి.అమ్మవారి సన్నిధిలో కళాభిషేకం: ఇంద్రకీలాద్రిపై ఇటువంటి శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు నిర్వహించడం వల్ల అమ్మవారి క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెంపొందుతుందని భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రదర్శన అనంతరం నాట్య గురువు విజయ్ కుమార్ ను బృంద సభ్యులను దేవస్థాన మర్యాదలతో గౌరవించారు.అమ్మవారి కృపాకటాక్షాల కోసం కళాకారులు చేసిన ఈ 'నృత్య నీరాజనం' విజయవాడ వాసులకు మరియు భక్తులకు ఒక మధురమైన ఆధ్యాత్మిక అనుభూతిని అందించింది.

## వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కిటకిటలాడిన ఇంద్రకీలాద్రి



విజయవాడ, మే 1 (నేటి శుభోదయ):- వైశాఖ పౌర్ణమి, శుక్రవారం, మే డే పబ్లిక్ హాలిడే, వరుస సెలవులు, వివాహాల సీజన్, వేసవి రద్దీతో ఇంద్రకీలాద్రి క్షేత్రం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కిటకిటలాడింది. దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో తెల్లవారు జాము నుండే అన్ని దర్శనం క్యూ లైన్లు కిక్కిరిసాయి. పౌర్ణమి సందర్బంగా శ్రీ కనకదుర్గ అమ్మవారు స్వర్ణ కవచంతో భక్తులకు దర్శనమిస్తుండగా దేవీ ఖడ్గమాలార్చన, శ్రీ చక్రనవావరణార్చన, చండీహోమం, లక్ష కుంకుమార్చన, శాంతి కళ్యాణం వంటి ఆర్జిత సేవల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల రద్దీని గమనించి ఆలయ ఈవో వి.కె. శీనానాయక్ భద్రతా ఏర్పాట్లు, క్యూ లైన్లు పరిశీలన చేశారు. భక్తులందరికి శ్రీ దుర్గామల్లేశ్వరుల దర్శనం సులభతరంగా అవ్వాలనే ధ్యేయంతో అదనపు విధులు కేటాయించిన దేవాలయ సిబ్బంది క్యూ లైన్ల క్రమబద్ధీకరణ, రద్దీ నియంత్రణ చర్యలు చేపట్టారు. ఉదయం 9.30 నుండే 500/- దర్శనం టికెట్ల అమ్మకాలు నిలుపుదల చేసి, అంతరాలయ దర్శనం నిలిపివేశారు. ఆలయ ఈవో శీనానాయక్ క్యూ లైన్ల లోని భక్తులతో మాట్లాడి దర్శనంకు పట్టే సమయం గురించి తెలుసుకొని, వేగంగా అమ్మవారి దర్శనం అయ్యేలా భక్తుల రద్దీ క్రమబద్ధీకరణ చేశారు. ప్రధాన ఆలయం వెనుక భాగంలోని టికెట్ స్కానింగ్ పాయింట్ వద్ద చంటి బిడ్డల తల్లులు, వృద్దులు, వికలాంగులకు టిక్కెట్ తో సంబంధం లేకుండా ప్రత్యేక దర్శనలైన్ ద్వారా దర్శనం ఏర్పాటు చేసారు. పెరిగిన వేసవి ఎండలకు తగ్గట్టుగా భక్తులకు ఉపశమనం కలిగేలా దేవస్థానం ఆధ్వర్యంలో సేవకుల ద్వారా మంచి నీరు, మజ్జిగ, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేసారు. భక్తులకు వేసవి ఎండల నుండి ఉపశమనం కల్పించేందుకు ప్రధాన ఆలయం చుట్టు ప్రక్కలా ఏర్పాటు చేసిన చలువ పందిళ్ళు క్రింద భక్తులు సేద దీరారు. కొండపైన, దిగువున చలివేంద్రాలు అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసారు. ప్రోటోకాల్ ఆఫీస్ ఆకస్మికంగా తనిఖీ చేసి, అధికారులు, ప్రజా ప్రతినిధులు నుండి వచ్చిన దర్శనం విన్నపాలు పరిశీలన చేసి, క్రమబద్ధీకరణ చేసి, విపరీతంగా పెరిగిన భక్తులరద్దీ వలన ప్రోటోకాల్ దర్శనాలు రద్దు చేసామని, మధ్యాహ్నం 3 తర్వాత ఇంద్రకీలాద్రికి రావాలని, సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇచ్చి పంపడమే ప్రస్తుత కర్తవ్యమని ఈవో రిఫరెన్స్ భక్తులకు నచ్చజెప్పారు. ఓం టర్నింగ్ నుండి ఘాట్ రోడ్ వైపు ఉన్న చెప్పులు స్థాండ్, క్లోక్ రూమ్, మొబైల్ భద్రపరచే కేంద్రాలను ఈవో పరిశీలించి భక్తులతో మాట్లాడారు. ఉచిత ప్రసాదం పంపిణీ, పూజా మందిరం వద్ద, చండీ హోమం వద్ద పరిశీలన చేసి, భక్తులకు ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. శ్రీ అమ్మవారికి మధ్యాహ్న నైవేద్యం కొరకు అన్ని దర్శనం క్యూ లైన్లు ఆపడంతో భక్తులరద్దీ తీవ్రంగా పెరిగింది. జాతీయ రహదారి పై రద్దీ పెరగడంతో ఘాట్ రోడ్ వైపు వాహనాల రాకపోకలు నిలుపుదల చేసి, దేవస్థానం బస్సులు, బ్యాటరీ వాహనాల ద్వారా భక్తులను కొండపైకి చేర్చే చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఈవో వి.కె. శీనానాయక్ మాట్లాడుతూ ఉహించని విధంగా ఇంద్రకీలాద్రిపై రద్దీ నెలకొందని, పౌర్ణమి, శుక్రవారం కావడంతో ఇప్పటికే సుమారు 40 వేల మందికి పైగా భక్తులు వచ్చారని అంచనా, భక్తులకు మంచి నీరు, ప్రసాదం, భోజనం ఏర్పాట్లలో లోటు లేకుండా ఏర్పాటు చేసామని అన్నారు.

## కార్మికులకు చట్టాల పట్ల అవగాహన కొరకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించిన పగిడిపల్లి రాము



విజయవాడ, మే 1 (నేటి శుభోదయ):- మండల న్యాయ సేవాధికార సంఘం విజయవాడ వారి ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా విజయవాడ కోర్ట్ కాంప్లెక్స్ లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు చట్టాల పట్ల అవగాహన కొరకు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్యానల్ న్యాయవాది పగిడిపల్లి రాము హాజరై, ప్రసంగిస్తూ భారతదేశంలో కార్మికుల రక్షణ కొరకు 29 చట్టాలు ఉన్నాయని ఏ కార్మికుడైన తన హక్కుల రక్షణ కొరకు కోర్టులను ఆశ్రయించాలని మండల న్యాయ సేవాధికార సంస్థ ద్వారా కార్మికులకు ఉచిత న్యాయ సేవలను పొందవచ్చునని ముఖ్యంగా అసంఘటిత రంగ కార్మికుల కొరకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారు ఒక పథకాన్ని రూపొందించినారని ఆ పథకం ద్వారా కార్మికులకు ఎన్నో రకాల ప్రయోజనాలను పొందవచ్చునని రాము అన్నారు.ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే మండల న్యాయ సేవాధికార సంఘాన్ని ఆశ్రయించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు అందజేసిన ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, మే 1 (నేటి శుభోదయ):- 62వ డివిజన్ పాయకాపురం రైతు మార్కెట్ వెనుక భగీరథ కాలనీ ప్రాంతంలో, 58వ డివిజన్ సింగ్ నగర్ కృష్ణ హోటల్ సెంటర్ సమీపంలోని అన్న నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు పాల్గొని, లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్ నగదును అందజేశారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలపై చర్చించారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, డివిజన్ ప్రతినిధులు, మహిళలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేదీ ఉదయం 6:00 గంటల నుంచే పేద ప్రజలకు ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందజేయడం ద్వారా ప్రభుత్వం వారి పట్ల ఉన్న నిబద్ధతను చూపిస్తోందన్నారు, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత, రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలకు కొత్త దిశా నిర్దేశం లభించిందని తెలిపారు. తాను ఈ నియోజకవర్గానికి శాసనసభ్యుడిగా బాధ్యతలు చేపట్టిన తరువాత, ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని.వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, బెడ్‌రెడ్డన్ బాధితులు, థలసీమియా మరియు కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పింఛన్లు వారి ఇళ్ల వద్దకే అందించే విధంగా పారదర్శక వ్యవస్థను అమలు చేస్తోందన్నారు,ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, గౌరవంతో సేవలు అందుతున్నాయని, దీనివల్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని తెలిపారు.గతంలో 3000 ఉన్న పింఛన్లు ఇప్పుడు వరుసగా 4000, 6000 వరకు పెంచడం ద్వారా పేదల ఆర్థిక స్థితి మెరుగుపడిందన్నారు,బెడ్‌రెడ్డన్ వారికి 10,000, తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న వారికి 15,000 వరకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నామని వివరించారు. 20 నెలల్లో దాదాపు 70,000 కోట్లను పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఖర్చు చేయడం ద్వారా సామాజిక న్యాయం సాధించడంలో ముందంజలో ఉందని, ఎన్ని కష్టాలు వచ్చినా, ఎలాంటి ఆర్థిక ఒత్తిడులు ఉన్నా, పేద ప్రజలకు అండగా నిలవడం ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.భవిష్యత్తులో కూడా సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తరించి, ప్రతి అర్హుడికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటామని,ఈ ప్రభుత్వం ఉన్నంత కాలం, ప్రతి నెల ఉదయం 6:00 గంటలకు పింఛన్లు ఇంటింటికి అందజేస్తూనే ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పిరియ జగదాంబ, పైడి తులసి, డివిజన్ అధ్యక్షులు జలకం రాజా, కూర్మాపు దుర్గారావు, డివిజన్ ఇన్చార్జిలు పైడి శ్రీను, పిరియ సోమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శులు మరియా బాబు, మల్లంపాటి రవికుమార్, దొండపాటి సుల్తానా, రైతు మంగరాజు తదితరులు జణూ జగదీశ్వరి, పాల్గొన్నారు.

## పమిడిముక్కలలో పేదల సేవలో, మేడే కార్యక్రమాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

### మేడేను పురస్కరించుకుని కార్మికులు, యాజమాన్యాలకు ప్రభుత్వం పురస్కారాల అందజేత.-ఉత్తమ కార్మికులు, పరిశ్రమల యాజమాన్యాలకు మేడే పురస్కారాలు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

### -శ్రమ శక్తి పురస్కారాలను అందించి సత్కరించిన సీఎం చంద్రబాబు



పామర్రు, మే 1 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) మీ ఉత్సాహం, సంతోషం చూస్తోంటే నాకు చాలా సంతోషంగా ఉంది. రెండేళ్లకు మునుపు మనం ఎక్కడా ఈ విధంగా సరదాగా కూర్చునే పరిస్థితి, నవ్వే పరిస్థితి లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం పామర్రు నియోజకవర్గం పమిడిముక్కల, గుడివాడ నియోజకవర్గం గుడ్లవల్లేరు లో మేడేను పురస్కరించుకుని కార్మికులు, యాజమానులకు ప్రభుత్వ పురస్కారాలను అందించిన అనంతరం మాట్లాడుతూ రాజకీయ నాయకులు బయట తిరిగే పరిస్థితి లేదనారు. ప్రజలందరికీ మరో స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదని, నేనేను, పవన్ కళ్యాణ్, ప్రధాన మంత్రి మోదీ ముగ్గురం కలిసి ఒకే హామీ ఇచ్చాం. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని చెప్పాం. ఆ మాట కోసం 22 నెలలుగా పని చేస్తున్నామన్నారు. ప్రతీ రోజు, ప్రతీ గంట లెక్కపెట్టుకుని తప్పు జరగకుండా సమస్యలు పరిష్కరిస్తూ ముందుకెళ్తున్నామన్నారు.ఒకటో తేదీ రాగానే గుర్తొచ్చేది పేదల సేవలో కార్యక్రమం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా ఎన్డీఏ కార్యకర్తలు కూడా సేవా భావంతో మీ వద్దకు వచ్చి ఎ ి ం చ ఁ న ్ల అందిస్తున్నారన్నారు.కష్టజీవులు మేడే అనగానే గుర్తొచ్చేది



కార్మికులు, ఎన్టీఆర్‌కు జన్మనిచ్చిన ప్రాంతం ఇది టీడీపీ జెండాలో చక్రం, నాగలి గుర్తులు పెట్టారు...పేదల కోసం ఇల్లు గుర్తు కూడా పెట్టారని, పసుపు శుభం ఏ వ్యక్తి ఏ కార్యక్రమం చేయాలన్నా పసుపు లేకుండా కార్యక్రమం జరగదని, దూరదృష్టి కలిగిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు.కార్మిక దినోత్సవం సందర్భంగా కష్టజీవులందరికీ మేడే శు బ ా క ా ం క ్షలు తెలుపుతున్నానని,62.47 లక్షల మందికి ప్రతీ నెలా పింఛన్లు అందిస్తున్నాన్నారు. రూ.63 వేల కోట్లకు పైగా పింఛన్లకు 22 నెలల్లో ఖర్చు చేశాం. ప్రతీ నెలా రూ.2,700 కోట్లు సిద్ధంగా ఉంచుతున్నామని, దేశంలో



ఎక్కడా లేని విధంగా ఏడాదికి రూ.33 వేల కోట్లు ఖర్చు పెడుతోన్న ఏకైక ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వం అన్నారు. దీన్ని భారంగా ఆలోచించడం లేదని,బాధ్యతగా ఆలోచిస్తున్నా. పేదలకు ఈ కార్యక్రమం వెసులుబాటు కల్పిస్తుందన్నారు.

## బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శక్తి యాప్, మహిళా భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

### ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగంతో విద్యార్థినిలలో చైతన్యం నింపిన జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్. ఉత్సాహంగా పాల్గొన్న 2,000 మంది విద్యార్థినిలు. మహిళల, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత. మహిళల భద్రత కోసం జిల్లాలో 5 శక్తి బృందలు. మహిళల భద్రతకు పెద్ద పీట వేసి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.ప్రివెన్షన్, ప్రొటెక్షన్, ప్రాసిక్యూషన్ ట్రిబుల్ పి విధానంలో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నాం జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్



బాపట్ల నేటి శుభోదయమే 1: మహిళలు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. బాపట్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శక్తి యాప్ వినియోగం మరియు మహిళా భద్రతపై శుక్రవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, అగ్రికల్చర్ కళాశాల, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలల ఎన్.సి.సి విద్యార్థినిలు పాల్గొన్నారు. మొత్తం 2,000 మంది విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని తమ మొబైల్ ఫోన్‌లలో శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థినిలతో సరదాగా ముచ్చటిస్తూ కళాశాలలో వారికి ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అందులో భాగంగా మహిళలు, బాలికల భద్రత కోసం శక్తి యాప్ ను ప్రత్యేకంగా రూపొందించారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమ మొబైల్ ఫోన్‌లలో శక్తి యాప్‌ను నిక్షిప్తం చేసుకోవాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు లేదా తక్షణ పోలీస్ సహాయం అవసరమైనప్పుడు శక్తి యాప్‌లోని ఎస్ఓఎస్ బటన్ నొక్కితే కొద్ది నిమిషాల్లోనే శక్తి బృందాలు లేదా సమీప పోలీస్ సిబ్బంది చేరుకొని సహాయం అందిస్తారని తెలిపారు.శక్తి యాప్‌తో పాటు పలు అత్యవసర హెల్ప్‌లైన్ నెంబర్లపై కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గృహహింసలు, వరకట్న వేధింపులు -- 181, మైనర్లపై లైంగిక వేధింపులు -- 1098, సైబర్ నేరాలు -- 1930, మహిళా వేధింపులు, అక్రమ రవాణా -- 1091, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల సమాచారం -- 1972, అన్ని అత్యవసర పరిస్థితులకు -- 112 కు కాల్ చెయ్యాలని తెలిపారు. మహిళలు ముందడుగు వేస్తేనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎస్పీ అన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు మహిళలు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. “మీ పోలీస్ -- మీ భద్రతే మా బాధ్యత” అని విద్యార్థినిలకు భరోసా కల్పించారు.బాపట్ల జిల్లా వ్యాప్తంగా మహిళలు, బాలికల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పోలీస్ యంత్రాంగానికి ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తోందన్నారు. జిల్లాలో మహిళల భద్రత కోసం 5 శక్తి బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు.ప్రివెన్షన్, ప్రొటెక్షన్, ప్రాసిక్యూషన్ (ఽతీఇఒూఽజ్రీఽఎ్రూ) విధానంలో ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తూ మహిళల భద్రతకు పెద్దపీట వేస్తూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు, బాలికలపై దాడులకు పాల్పడిన ఘటనలలో నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకొని వారికి శిక్షలు పడేలా పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు. శక్తి పోలీస్ బృందలు బహిరంగ ప్రదేశాలలో నిఘా ఉంచి ఆకతాయిలను గుర్తిస్తూ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ మహిళలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు.ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలను బాపట్ల జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. ఇబ్బందికర పరిస్థితుల్లో మహిళలు నేరుగా 112 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయవచ్చని సూచించారు. ప్రతి గ్రామాన్ని ఒక పోలీస్ కానిస్టేబుల్ దత్తత తీసుకునే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ఆ గ్రామాల్లో మహిళలకు కలిగే ఇబ్బందులపై నిరంతరం పోలీసులు నిఘా ఉంచుతారని చెప్పారు. సచివాలయ వ్యవస్థలో భాగమైన మహిళా పోలీసులు కూడా మహిళల రక్షణకు సంబంధించిన అంశాలపై స్పందించేలా సూచనలు జారీ చెయ్యడం జరిగిందన్నారు.మహిళలపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, గృహహింస నిరోధక చట్టం, పోక్సో చట్టం వంటి చట్టాల ప్రకారం నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కోర్టు మానిటరింగ్ వ్యవస్థను కూడా పటిష్టం చేసి మహిళలపై నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ సిహెచ్.చంద్రమౌళి, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, సెక్రటరీ మానం నాగేశ్వరరావు, బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ హిమబిందు, వివిధ కళాశాలల విద్యార్థినిలు, ఇతరులు పాల్గొన్నారు.

## బాధితుడి సమస్యకు తక్షణ పరిష్కారం, బీసెంట్ రోడ్ పర్యటనలో వినతికి వెంటనే స్పందించిన సీఎం నారా చంద్రబాబు నాయుడు

### వికలాంగుడికి అండ -- పెన్షన్, ఇల్లు, ఉపాధి సదుపాయం



విజయవాడ, మే 1 (నేటి శుభోదయ):- సమస్యల పట్ల స్పందనలో ముందుండే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమ దృక్పథానికి నిదర్శనంగా, 33వ డివిజన్ సత్యనారాయణపురం రవీంద్రభారతి స్కూల్ సమీపంలో నివసించే చింతలపూడి దుర్గారావుకు తక్షణ సహాయం అందింది.ఇటీవల బీసెంట్ రోడ్ పర్యటన సందర్భంగా సీఎం ను కలిసిన దుర్గారావు షుగర్ వ్యాధి కారణంగా ఒక కాలు తొలగించుకోవాల్సి వచ్చి, కుటుంబ పోషణ చాలా కష్టంగా మారిందని విన్నవించారు, ఈ వినతికి ముఖ్యమంత్రి వెంటనే స్పందించి, జిల్లా యంత్రాంగం, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.దీనితో, దుర్గారావుకు ప్రతి నెల ఎన్టీఆర్ భరోసా వికలాంగ పెన్షన్‌గా రూ.6,000 మంజూరు చేయడమే కాకుండా, స్వంత ఇంటి కల నెరవేర్చేందుకు 2 సెంట్ల స్థలం కేటాయించేందుకు చర్యలు ప్రారంభించారు. అలాగే, ఆర్థికంగా నిలదొక్కుకునేలా ్రవీ స్వానిది పథకం ద్వారా రూ.30,000 రుణ సహాయం అందించి, జూట్ బ్యాగ్స్ స్ట్రీట్ వెండర్‌గా ఉపాధి కల్పించేలా ప్రోత్సహించారు.శుక్రవారం జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా, ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు మార్గదర్శకత్వంలో, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్ధార్థ దుర్గారావు నివాసానికి వెళ్లి రూ.6,000 వికలాంగ పెన్షన్ నగదును అందజేశారు, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, ఇకపై ప్రతి నెల పెన్షన్ నగదు నేరుగా వారి ఇంటికి చేరేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వీరమాచినేని లలిత కిషోర్, డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే గద్దె, గద్దె అనురాధ




విజయవాడ, మే 1 (నేటి శుభోదయ):- ప్రజా సమస్యలకు వేదికగా ప్రజాదర్బార్ ఉపయోగపడుతోందని, ప్రజా సమస్యలను తెలుసుకొనేందుకు ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యాక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్, తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ చెప్పారు. పటమట అశోక్‌నగర్‌లోని తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యాక్రమం శుక్రవారం జరిగింది. తూర్పు ఎమ్మెల్యే గద్దె తో పాటుగా తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ హాజరై ప్రజల నుంచి సమస్యలపై వినతి పత్రాలను తీసుకున్నారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం 9.30 నుండి మధ్యాహ్న ఒంటిగంటవరకు వినతుల స్వీకరణ అనంతరం పార్టీ క్యాడర్ తో సమావేశం నిర్వహించారు. ప్రజలందరికీ ప్రజార్బార్ గురించి ప్రచారం చేయాలని పార్టీ నాయకులను వారు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె , గద్దె అనురాధ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు ప్రతి శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయం ఆవరణలో ప్రజాదర్బార్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజాదర్బార్‌లో తెలియజేసిన ప్రతి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజా సమస్యల గురించి అస్సలు పట్టించుకోలేదని చెప్పారు. ప్రజాదర్బార్‌లో తెలియజేసిన ప్రతి సమస్యను ఆన్‌లైన్‌లో నమోదు చేసి పరిష్కరించే విధంగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నామని చెప్పారు. అందువల్ల ప్రజలు ఈ ప్రజాదర్బార్ కార్యాక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమములో ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి గాంధీ, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, పఠాన్ హయత్ ఖాన్, గాబ్రియేల్, నూతి శ్రీను, బెజవాడ నజీర్, మేదరమెట్ల నారాయణ, ప్రభుత్వ అధికారులు, దుర్గా శాంతి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం

### : ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, మే 1 (నేటి శుభోదయ):- కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు.శుక్రవారం ఉదయం తూర్పు లోని 12వ డివిజన్ లో ఉన్న ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కార్యాలయంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై డివిజన్‌లోని పారిశుద్ధ్య కార్మికులకు నూతన దుస్తులను అందచేశారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం తమ కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని చెప్పారు. కార్మికులతో పాటుగా వారి కుటుంబ సభ్యులు సంతోషంగా ఉండాలని అన్ని విధాలుగా చర్యలు చేపట్టామని చెప్పారు. కార్మికుల హక్కులు, వారి సంక్షేమానికి తమ కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, నియోజకవర్గంలోని కార్మికులకు తన వంతు సాయంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నానని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పొట్లూరి సాయిబాబు, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, మేదరమెట్ల నారాయణ, కరీమ్, పఠాన్ హయత్ ఖాన్, మాదాల రాజ్యలక్ష్మి, గుండు శ్రీను, మెడబలిమి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో అర్హుల గడప వద్దకే సంక్షేమం గద్దె అనురాధ



విజయవాడ, మే 1 (నేటి శుభోదయ):- సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 4వ డివిజన్, చీరాజ కళ్యాణ మండపం వెనుక ఉన్న ప్రకాష్ నగర్ ప్రాంతంలో ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ లబ్దిదారుల ఇళ్ళకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి పింఛన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హుల గడపదాకా చేరుతున్నాయని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక భద్రత, నమ్మకం కలుగుతోందని పేర్కొన్నారు. అదేవిధంగా పేదలు, వృద్ధులు, దివ్యాంగులు వంటి అర్హులైన ప్రతి ఒక్కరికీ సమయానికి పింఛన్లు అందించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తుందని అని ఆమె స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమమే చంద్రబాబు ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి ఇంటికి సహాయం చేరేలా కృషి కొనసాగిస్తామని తెలిపారు. కేవలం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కోసం ఈ నెలలో ఎన్టీఆర్ రూ. 2,720.67 కోట్లు కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు రూ.63,158 కోట్లను ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల రూపంలో పేదలకు అందించామని తెలిపారు. ఒకటవ తారీకు సెలవు రోజు అయితే ముందురోజే పింఛన్లు ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, వెంకటేశ్వరరావు, రాంబాబు తదితరులు ఉన్నారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఫించను అందచేస్తాం: ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, మే 1 (నేటి శుభోదయ):- రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఫించన్లు అందచేస్తామని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. శుక్రవారం ఉదయం తూర్పులోని 12వ డివిజన్‌లో ఫించన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై లబ్ధిదారులకు ఫించన్ల సొమ్మును అందచేశారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రజా సంక్షేమ పథకాలకు నాంది పడిందన్నారు. అన్న ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కిలో రూ.2లకు బియ్యం, పేదలకు ఫించన్లు, జనతా వస్త్రాల పంపిణీ, పేదలకు ఇళ్ళు కేటాయింపు వంటి సంక్షేమ పథకాలను అమలు చేశారని చెప్పారు. అన్న నందమూరి తారక రామారావు ప్రవేశపెట్టి, అమలు చేసిన సంక్షేమ పథకాల అమలును చూసిన తర్వాతే దేశంలోని మిగిలిన రాష్ట్రాలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని చెప్పారు. ఆనాడు రూ.35 తో ప్రారంభమైన ఫించన్లను నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అర్హులైన ప్రతి ఒక్కరికి రూ.4 వేలు ఇస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఫించన్లను అందచేస్తామని గద్దె చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పొట్లూరి సాయిబాబు, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, మాదాల రాజ్యలక్ష్మి, కరీమ్, హయత్ ఖాన్, గుండు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలి



విజయవాడ, మే 1 (నేటి శుభోదయ):- నగరంలో పెరుగుతున్న దోమల సమస్యను నియంత్రించేందుకు ప్రతి ఇంట్లో ఫ్రైడేను, డ్రై డే గా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ బయాలజిస్ట్ వి.కామేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఉదయం కుండ వారి కండ్రిక పరిసర ప్రాంతాలలో లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించి ఆ ప్రాంతంలో గల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బయాలజిస్ట్ వి. కామేశ్వరరావు మాట్లాడుతూ నగరంలో దోమల సమస్యలను నియంత్రించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ విస్తృతమైన చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగా నగరంలో ఉన్న కాలువల్లో పూడికలు తొలగించి నీటి ప్రవాహం ఎక్కడ ఆగకుండా చూసుకుంటున్నారని, ట్రాక్టర్ మెషిన్ తో బోట్ల సహాయంతో సిబ్బంది కాలువల్లో పర్యటించి గుర్రపుడెక్కలను, వ్యర్థాలను తొలగిస్తున్నారని, సిబ్బంది వెళ్లలేని చోట డ్రోన్ ని పంపించి ఎంఎల్ ఆయిల్స్ స్ప్రే చేసి దోమల లార్వా ఉత్పన్నమవుకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.మరోవైపు నగర పరిధిలో ఫాగింగ్, స్ప్రేయింగ్, మరి కొన్నిచోట్ల దోమల లార్వాని తినే గంబోజియా చాపలను విడుదల చేస్తూ నగరంలో దోమల నియంత్రణకు విస్తృతమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఒకవైపు విజయవాడ నగరపాలక సంస్థ చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రతి ఇంట్లో దోమలు ఉత్పన్నం అవ్వకుండా డ్రైడే పాటించాలని అది ప్రతి శుక్రవారం పాటిస్తే ప్రతి ఇంట్లో దోమల సమస్యలు ఉండవని అన్నారు.ప్రతి శుక్రవారం తమ ఇంట్లో, ఇంటి చుట్టు పరిసరాలలో ఎక్కడ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, ముఖ్యంగా తొట్లు, వాడుక లేని బకెట్లు, మగ్గులు, డ్రమ్ములు, పూల కుండీలు, అలా ఏ వస్తువు అయినా వాడుకంలో లేనివి అందులో నీటి నిల్వ ఉండే అవకాశం ఉన్నవి, ప్రతి శుక్రవారం వాటిని గమనించి ఆ నిల్వ ఉన్న నీరుని పారవేస్తే ఇంట్లో దోమల సమస్య తగ్గుతుందని అన్నారు. అజిత్ సింగ్ నగర్ ప్రాంతంలో ఉన్న ప్రజలకు వారి ఇంటి వద్దకు వెళ్లి నీటి నిల్వలు ఎక్కువగా ఉండే అవకాశం ఎక్కడ ఉన్నాయని చూపించి, వాటిని పారేస్తే అందులో లార్వా చచ్చిపోతుందని వారికి అవగాహన కల్పించి ప్రతి శుక్రవారం దీన్ని పాటిస్తే దోమలను శాశ్వతంగా నియంత్రించవచ్చని వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బయాలజిస్ట్ తో పాటు డిస్ట్రిక్ట్ మలేరియా ఆఫీసర్ రాజు నైక్, సానిటరీ ఇన్స్పెక్టర్లు, మలేరియా సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పింఛన్ లబ్ధిదారులకు సకాలంలో పింఛన్ పంపిణీ

వివిఎంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, మే 1 (నేటి శుభోదయ):- విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం టిటిడి కళ్యాణ మండపం రోడ్డు, ఐనాక్స్ థియేటర్, నాగేశ్వరావు పంతులు రోడ్డు, బిఆర్టిఎస్ రోడ్, సత్యనారాయణపురం ప్రాంతాలని పర్యటించి పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. బావాజీ పేట పరిసర ప్రాంతాలని పర్యటించి ఎన్టీఆర్ భరోసా పింఛను లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.ఆ ప్రాంతాల్లో గల పింఛను లబ్దిదారుల ఆధార్ కార్డు పరిశీలించి, ఫేస్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్ ఆర్ ఎస్ ) ద్వారా చెక్ చేసి పింఛన్ డబ్బులు అందించారు. వారితో మాట్లాడి వాళ్లకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ప్రతినెల పింఛను వస్తుందా లేదా, ఇంటికి వచ్చి ఇస్తున్నారా లేదా, ఎంత డబ్బులు ఇస్తున్నారు లాంటి ప్రశ్నలు వాళ్ళని అడిగి, ప్రతినెలా ఇస్తున్న పింఛను తీరును పరిశీలించారు. ఆ ప్రాంతంలో గల ప్రజలతో స్వయంగా మాట్లాడి ప్రతినెల పెన్షన్ వస్తుందా లేదా? ఎంత పెన్షన్ వస్తుంది? ఇతర సమస్యలు ఏమైనా ఉన్నాయా అని మాట్లాడితెలుసుకున్నారు. ప్రతి నెల సమయానికి పెన్షన్ సిబ్బంది అందిస్తున్నారని ఎటువంటి సమస్యలు లేదని వారు తెలుపగా సంతృప్తి చెందారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అక్కడున్న పింఛన్ లబ్ధిదారులకు స్వయంగా తానే ఎఫ్ ఆర్ ఎస్ తీసి పింఛన్ డబ్బులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మధ్యాహ్నం మూడు గంటల వరుకు, సర్కిల్ వన్ పరిధిలో 19,873 పెన్షన్ లకు గాను 18,068, సర్కిల్ 2 పరిధిలో 25,301 పెన్షన్ లకు గాను 22,891, సర్కిల్ 3 పరిధిలో 19,999 పెన్షన్ లకు గాను 17,813, మూడు సర్కిల్స్ పరిధిలో మొత్తం 65,173 పెన్షన్ లకు 58,772 పెన్షన్ల పంపిణీ చేశారని, అంటే దాదాపు 90% పెన్షన్ పంపిణీ చేశారని తెలిపారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ ప్రభుదాస్, పి.ఓ (యూ సి డి) యం. విజయ లక్ష్మి, సిడిఓ జగదీశ్వరి ,తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి స్వాధీనం ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



గుడివాడ, మే 1 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గంజాయి అమ్ముతున్న ఇద్దర్ని అరెస్ట్ చేసి పదికిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని ఈగల్ టీం సీఐ ఎం .రవీంద్ర తెలిపారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ పి . వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో గుడివాడ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతంలో లో తనిఖీలు చేసి సూరజ్ దిగల్ శ్రీ(ఒడిస్సా ),సోనాలి దిగల్ (ఒడిస్సా ) అనే ఇద్దరు వ్యక్తుల వద్ద నుండి 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, వారిరువురిని అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం గుడివాడ ఎక్సయిజ్ స్టేషన్ కి అప్పగించారు. ఈ దాడుల్లో ఎస్. ఐ. ఎం .రామశేషయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల మంచి కోసం సీఎం చంద్రబాబు గొప్ప ఆలోచనలు చేస్తున్నారు

-ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**36వవార్డులో ఆత్మీయ పలకరింపులతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.-కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే రాముకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**



గుడివాడ మే 1( అజయ్ నారగాని,- నేటి శుభోదయ ) నిరంతరం ప్రజల మంచి కోసం ఆలోచించే సీఎం చంద్రబాబు వారి సంక్షేమానికి అనేక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ పట్టణం 36వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం ఉదయం పాల్గొన్నారు. నూతనంగా మంజూరైన పెన్షన్లతో పాటుగా పలువురు లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరిస్తూ ఎమ్మెల్యే రాము ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నగదును పంపిణీ చేశారు. నూతన పెన్షన్ నగదు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే రాము మరియు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మంచివాడు మా రాము అంటూ ఎమ్మెల్యేతో పలువురు వృద్ధులు తమ సెల్ ఫోనుల ద్వారా ఫోటోలు దిగారు.అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడారు.సీఎం చంద్రబాబు ప్రణాళిక ప్రకారం కొత్త పెన్షన్ల మంజూరును నిరంతర ప్రక్రియగా చేయడమే కాకుండా, వితంతు పెన్షన్లు ప్రక్రియను సులభతరం చేశారన్నారు.గొప్ప ఆలోచనలతో సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల గురించి ఆలోచిస్తూ అనేక మంచి పనులు చేస్తుందన్నారు.కార్యాలయాల్లో కూర్చొని చట్టాలు చేయడం కాదు ప్రజల మధ్య ఉంటూ ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు మనం వారిని ఆదుకోవాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా గుడివాడ నియోజకవర్గంలో పర్యటిస్తున్నానని పేర్కొన్నారు.గుడివాడ అభివృద్ధికి ప్రజలు ఇస్తున్న మద్దతు చూస్తుంటే నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ సింహాద్రి గారు,రావి వెంకటేశ్వరరావు, గోర్జి సత్యనారాయణ, పంద్రాజు సాంబయ్య, లింగం ప్రసాద్,బీజేపీ అంగడాల సతీష్, రామ్ దేని వేణు, కుందేటి ప్రసాద్,నాగేశ్వరరావు లోకల్ నాయకులు లోయ విజయ్, కొలుసు సతీష్, గొర్ల శ్రీలక్ష్మి, మెరుగు మాల బ్రహ్మయ్య, వీర్ల వెంకటేశ్వరరావు, జొన్నలగడ్డ రామలక్ష్మి, పిచ్చయ్య, గోరిపత్తి ప్రసాద్, లోయ గిరిధర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తూ గుండెపోటుతో మహిళ మృతి



యాడికి మే 01 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తూ మహిళ గుండెపోటుతో మృతి చెందిన ఘటన శుక్రవారం యాడికిలో చోటుచేసుకుంది. తాడిపత్రి నుంచి గుత్తి వైపు ప్రయాణం చేస్తుండగా మార్గమధ్యంలో మహిళకు హార్ట్ అటాక్ రావడం జరిగిందని బంధువులు తెలిపారు. వివరాల మేరకు చిన్నపరెడ్డి వెంకటరామిరెడ్డి భార్య చిన్నపరెడ్డి అంకాలమ్మ వీరు గుడిపాడు గ్రామంలో నివసించేవారు. వీరికి ముగ్గురు కొడుకులు ఒక కుమార్తె ఉన్నారు. ప్రస్తుతం తాడిపత్రిలో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో బంధువుల వివాహానికి తాడిపత్రి నుంచి గుత్తికి వెళ్తుండగా తిరునాంపల్లి సమీపంలో అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే యాడికి ప్రభుత్వ ఆసుపత్రిలో 108 అంబులెన్స్కు సమాచారం అందించగా సిబ్బంది యాడికి బస్టాండుకు చేరుకుని ఆమెను యాడికి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే ఆసుపత్రికి చేరుకునేలోపే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు....

# రామవరప్పాడు పటేల్ నగర్‌లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్లు అందజేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

**-నియోజకవర్గవ్యాప్తంగా 40,368 మందికి పెన్షన్లు పంపిణీ చేసినట్లు వెల్లడి**

**-విజయవాడ రూరల్ మండలంలో 10,400 మందికి రూ.4.70 కోట్ల విలువైన పెన్షన్ల పంపిణీ**



విజయవాడ, మే 1( అజయ్ నారగాని - నేటి శుభోదయ) అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శుక్రవారం విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు పటేల్ నగర్‌లో అధికారులతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. స్వయంగా ఇంటి వద్దకే వెళ్లి లబ్దిరులకు నేరుగా పెన్షన్లు అందచేశారు. నియోజకవర్గవ్యాప్తంగా మొత్తం 40,368 మందికి పెన్షన్లు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఇందులో భాగంగా విజయవాడ రూరల్ మండలంలోని తొమ్మిది గ్రామాల్లోనే 10,400 మందికి సుమారు రూ.4.70 కోట్లను అందజేసినట్లు తెలిపారు. రామవరప్పాడు గ్రామ ప్రజలు ఈ నెలలోగా ఆస్తి పన్నులు చెల్లిస్తే 5 శాతం రాయితీ లభిస్తుందని సూచించారు. రామవరప్పాడు సచివాలయం-3 భవన పరిస్థితిపై ఎమ్మెల్యే తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. భవనం శిథిలావస్థకు చేరుకుని, ప్రజలు కూర్చునే కనీస సౌకర్యాలు కూడా లేవని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో పాలన అస్తవ్యస్తంగా సాగిందని విమర్శిస్తూ, తొమ్మిది మంది సిబ్బంది ఉన్న రామవరప్పాడు సచివాలయం-3 లో మార్చి నెలలో కేవలం 28 సమస్యల పరిష్కారం జరగడం పనితీరుకు నిదర్శనం అని అన్నారు. సిబ్బంది కేటాయింపులో తీవ్ర అసమానతలు ఉన్నాయని పేర్కొన్న ఆయన, 2,300 ఓట్లు ఉన్న గూడవల్లిలో 10 మంది సిబ్బంది ఉంటే, 50 వేల జనాభా ఉన్న రామవరప్పడులో కేవలం 27 మంది మాత్రమే ఉండటం అన్యాయం అన్నారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో సిబ్బంది పునర్వ్యవస్థీకరణపై చర్చించి పరిష్కారం సాధిస్తానని హామీ ఇచ్చారు. సచివాలయాల్లో ఆన్లైన్ లో సెలవుల నమోదు లేకపోవడం, ఇన్వర్డ్-అవుట్వర్డ్ రిజిస్టర్లు, పబ్లిక్ గ్రీవెన్స్ బుక్స్ నిర్వహణలో నిర్లక్ష్యం పట్ల ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రోటోకాల్ పాటించకపోతే ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. అదేవిధంగా రామవరప్పాడు, ప్రసాదంపాడు వంటి జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకులు కామన్ సైట్లను ఆక్రమించుకోవడం వల్లే హెల్త్ సెంటర్లకు స్థలం లభించలేదని విమర్శించారు. అంబాపురంలో కోట్ల విలువైన భూమిని ఆక్రమించుకున్నారని ఆరోపిస్తూ, ఆ భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. స్థలాభావం కారణంగా కీలక ప్రాజెక్టులు నిలిచిపోతున్నాయని, రామోజీరావు ఫౌండేషన్ భవనం వంటి అవకాశాలు కోల్పోయామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విజయవాడ రూరల్ మండల ఎంపీడీవో పార్థసారధి, గన్నవరం ఏయంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, విజయవాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి మూల్పురి సాయి కళ్యాణి, రామవరప్పాడు గ్రామ టిడీపీ ప్రధాన కార్యదర్శి మున్నంగి సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లా ఆనంద్, పట్టపు చంటి, బొమ్మసాని అరుణ, నెక్కంటి శ్రీదేవి, మేకల స్వాతి, కొంగన రవికుమార్, బుద్ధవరపు పరశురామయ్య, ఇజ్జు రాము, గుజ్జర్లపూడి బాబురావు, బొప్పన హరికృష్ణ, సర్నాల బాలాజీ, కళ్లేపల్లి రామకృష్ణ, రాంబాబు, మత్తె రాధాకుమార్, అప్పలరాజు, బాలు, రోశయ్య, అడ్డగిరి రామకృష్ణ, శాంతి, కళ్లేపల్లి సాయి రామరాజు, పరుచూరి నరేష్, కొసరాజు సాయి, గంపా శ్రీనివాస్, చల్లగాలి సునీల్, సొంగా సంతోష్, ఎల్ వెంకటేష్ , కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కనుల పండుగగా శ్రీ క్షీర భావనారాయణ స్వామి వారి దివ్య రథోత్సవం

**-- పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ, యంపి, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ.భక్తిపారవశ్యంలో భావపురి క్షీర భావనారాయణ స్వామి రథోత్సవం**



బాపట్ల నేటి శుభోదయమే 1 : బాపట్ల పట్టణంలోని అతి ప్రాచీన పుణ్యక్షేత్రం శ్రీమతసుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావనారాయణ స్వామి వారి 1433వ నవాహ్నిక బ్రహ్మోత్సవాలు భాగంగా ప్రధాన ఘట్టమైన దివ్య రథోత్సవ మహోత్సవం శుక్రవారం భక్తుల జయజయధ్వానాల మధ్య కోలాహలంగా జరుగుతోంది. ఈ పవిత్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ మరియు స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు,యం పి. తెన్నేటి కృష్ణ ప్రసాద్ , మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులతో కలిసి స్వామివారి దివ్య రథాన్ని లాగి రథోత్సవాన్ని ప్రారంభించారు . జిల్లా ఉన్నతాధికారులు మరియు ఎమ్మెల్యే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు . రథోత్సవాన్ని తిలకించేందుకు బాపట్ల పరిసర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఎస్పీ ఆదేశాలమేరకు బాపట్ల పట్టణ సీఐ రాంబాబు ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించగా, మున్సిపల్ అధికారులు భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పించారు. భావపురి పట్టణం గోవిందా.. నారాయణ స్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ గ్లోరియా, ఎమ్మర్వో సలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, డిఎంహెచ్వో విజయమ్మ, డిఎస్పీ చంద్రమౌళి, భాజపా జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్, వైయస్సార్సీపి సమన్వయకర్త కోన రఘుపతి, జనసేన సమన్వయకర్త నామన వెంకట శివ నారాయణ, వేగేశన రాకేష్ వర్మ, ముప్పలనేని శ్రీనివాస రావు, ముప్పలనేని సుశాంత్,ఆలయ అధికారులు, అర్చకులు, స్థానిక నాయకులు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు గుడ్లవల్లేరు పర్యటన విజయవంతం

-గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

-పర్యటన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.

-హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికిన... మంత్రులు ఎమ్మెల్యేలులి

కూటమి నాయకులను పేరుపేరునా సీఎం చంద్రబాబు పరిచయం చేసిన.... ఎమ్మెల్యే రాము -గుడ్లవల్లేరు లో ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ప్రారంభించిన సీఎం.



గుడ్లవల్లేరు మే 1 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ,) ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుడ్లవల్లేరు పర్యటన శుక్రవారం విజయవంతంగా ముగిసింది. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా జరిగాయి.పమిడిముక్కల కార్యక్రమాలు ముగించుకొని సాయంత్రం 4:30 గంటలకు ఇంజనీరింగ్ కళాశాల హెలీప్యాడ్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంత్రులు సత్యకుమార్, కొల్లు రవీంద్ర, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, కూటమి నాయకులు పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా హెలీప్యాడ్ వద్ద గుడివాడ నియోజకవర్గ కూటమి నాయకులను పేరుపేరునా సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే రాము పరిచయం చేశారు. నాయకులతో సీఎం చంద్రబాబు ఆప్యాయంగా ముచ్చటించారు.అనంతరం స్టేషన్ రోడ్‌లో నూతనంగా నిర్మించిన ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ హాస్పిటల్‌ను మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇన్స్టిట్యూట్ ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు.పర్యటనలో భాగంగా ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సీనియర్ టీడీపీ నాయకులు, ఉమ్మడి కృష్ణా జిల్లా మాజీ టీడీపీ అధ్యక్షుడు వల్లభనేని బాబురావును గుడ్లవల్లేరు లోని ఆయన నివాసంలో సీఎం చంద్రబాబు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.పర్యటన ముగించుకొని హెలీప్యాడ్‌కు చేరుకున్న సీఎం చంద్రబాబుకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, జిల్లా కలెక్టర్ బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు గౌరవ వీడ్కోలు పలికారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుడ్లవల్లేరు పర్యటన విజయవంతం కావడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. పర్యటనకు పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలకు, సహకరించిన పోలీస్, అధికార యంత్రాంగానికి, భాగస్వామ్యమైన కూటమి నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు చెప్తున్నట్లు ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.సీఎం చంద్రబాబు పర్యటనలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాట్రాగడ్డ రవికుమార్, పొట్లూరి రవి, నియోజకవర్గ టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబయ్య, వాసే మురళి, దానేటి సన్యాసిరావు,పోలవరపు వెంకట్రావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సాయన పుష్పవతి, పలువురు కూటమి నేతలు, అధికార ప్రముఖులు, పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## మంత్రి సత్యకుమార్ ను కలిసిన గుడివాడ బి. జె. పి. నాయకులు



గుడ్లవల్లేరు, మే 1 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గుడ్లవల్లేరు మండలం లో ఎల్ వి ప్రసాద్ ఐ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యఅతిథి ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆక్వా డైరెక్టర్ గుత్తికొండ శ్రీ రాజబాబు భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంగడాల సతీష్, కిసాన్ అధ్యక్షుడు అయ్యప్ప గుడ్లవల్లేరు మండలం నాయకులు దిలీప్ గారు జిల్లా యువ మోర్చా కార్యదర్శి గాదం శెట్టి ఫణి కుమార్ గుడివాడ ఒకటవ పట్టణ అధ్యక్షుడు కోనేటి వెంకటేష్ నందివాడ మండలం అధ్యక్షుడు రాంప్రసాద్ మర్యాదపూర్వకంగా కలవడం కలిశారు.



# దోచుకోవడమే మీ నాలెడ్జ్ ప్రజా సేవే నా నాలెడ్జ్

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ సవిత**
**-టీటీడీ లెటర్లు అమ్ముకోవడం.**
**గన్ చూపి దోచుకోవడం అప్పులు ఎగ్గొట్టడం ఇదీ మీ నాలెడ్జ్**
**-సంస్కారంతో రాజకీయాలు చేస్తున్నాం**
**-సంయమనంతో ఉన్నామని నోరు జారితే ఖబడ్దార్ : మంత్ర సవిత హెచ్చరిక**
**-రొద్దంలో రూ.4 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్లు ప్రారంభం**



రొద్దం, మే 1 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) నాకు టీటీడీ లెటర్లు అమ్ముకునే నాలెడ్జ్ లేదని, సొంత కార్యకర్తలపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, వాళ్లిళ్లలో జింక మాంసం పెట్టి వేధించిన నాలెడ్జ్ నాకు లేదని, కళ్యాణదుర్గం నుంచి బెంగుళూరుకు లారీల్లో ఇసుక తీసుకెళ్లి అమ్ముకునే నాకు నాలెడ్జ్ లేదు వర్కులు అమ్ముకునే నాలెడ్జ్ లేదఅఱ గన్ చూపించి దోచుకోవడమనే నాలెడ్జ్ అస్సలా లేదు చెరువులు కబ్జా చేయడం, అక్రమ లే అవుట్లు వేసి అమ్ముకోవడం నాకు తెలీదు. పెనుకొండ ప్రజలకు సేవ చేయడం నాకు తెలిసిన నాలెడ్జ్ పేదలకు విద్య, వైద్యమందించడం మాత్రమే నాకు తెలిసిన నాలెడ్జ్ ... మా దగ్గర చెప్పులు ఉన్నాయి కానీ మా నాయకుడు మాకు సంస్కారం నేర్పారు. బెంగుళూరు నుంచి కళ్యాణదుర్గం.. అక్కడి నుంచి పెనుకొండ ఇక్కడి నుంచి మళ్లీ బెంగుళూరుకు షటిల్ సర్వీసులు చేసే వలస పక్షులను నమ్ముకోవొద్దని వైసీపీ కార్యకర్తలకు నా సూచన నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకుంటే ఖబడ్దార్ అని వైసీపీ నాయకురాలు ఉషశ్రీ చరణ్ నుద్దేశించి రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. రొద్దం మండలంలో రూ.4 కోట్లకుపైగా వెచ్చించి నిర్మించిన బీటీ రోడ్లను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. తనకు రాజకీయాలకంటే ముందే ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ పేరుతో పేదలకు విద్య, వైద్యమందించానన్నారు. తాగునీటి పంపిణీ చేశానన్నారు. కరోనా సమయంలో నియోజక వర్గంలో విస్తృతంగా తనకు తోచిన మేర సహాయమందించానని మంత్రి సవిత తెలిపారు.

## ప్రజా సేవే నాకు తెలిసిన నాలెడ్జ్

ఎస్ఆర్ఆర్ ట్రస్టీగా, మంత్రిగా ప్రజలకు సేవ చేయడమే తనకు తెలిసిన ఏకైక నాలెడ్జ్ అని మంత్రి సవిత స్పష్టం చేశారు. టీటీడీ లెటర్లు అమ్ముకునే నాలెడ్జ్ తనకు అవసరంలేదన్నారు. మంత్రిగా తానిచ్చే టీటీడీ లెటర్లను కేవలం పెనుకొండ ప్రజలకు మాత్రమే ఇస్తున్నానని తెలిపారు. సొంత కార్యకర్తలపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం తనకు తెలియని నాలెడ్జ్ అని అన్నారు. వాళ్లిళ్లలో జింక మాంసం పెట్టి వేధించిన నాలెడ్జ్ కూడా తనకు అవసరం లేదన్నారు. కల్యాణదుర్గం నుంచి బెంగుళూరుకు లారీల్లో ఇసుక తీసుకెళ్లి అమ్ముకునే నాలెడ్జ్ కూడా లేదన్నారు. వర్కులు అమ్ముకోవడంతో పాటు గన్ చూపించి దోచుకోవడమనే నాలెడ్జ్ తనకు అస్సలా లేదన్నారు. చెరువులు కబ్జా చేయడం, అక్రమ లే అవుట్లు వేసి అమ్ముకోవడం తనకు తెలీదన్నారు. పెనుకొండ ప్రజలకు సేవ చేయడమే తనకు తెలిసిన నాలెడ్జ్ అని మంత్రి సవిత స్పష్టంచేశారు.

## వలస పక్షులను నమ్మొద్దు

ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి.. వాళ్లకున్న నాలెడ్జ్ తో రాష్ట్రాన్ని దిగజార్చారని జగన్ పైనా, వైసీపీ నాయకులపైనా మంత్రి సవిత మండిపడ్డారు. నిజంగా వాళ్లకు నాలెడ్జే ఉంటే కళ్యాణదుర్గం తంతే పెనుకొండలో ఎందుకు పడ్డారని ఉషశ్రీ చరణ్ నుద్దేశించి ఎద్దేశా చేశారు. బెంగుళూరు వయా కళ్యాణదుర్గం వయా పెనుకొండ వయా బెంగుళూరుకు షటిల్ సర్వీసులు చేసే వలస పక్షులను నమ్ముకోవొద్దని వైసీపీ నాయకులను మంత్రి సవిత సూచించారు. నియోజక వర్గ అభివృద్ధికి రేయింబవళ్లు కృషి చేస్తున్నానని, తనకు సహకరించాలని వైసీపీ నాయకులకు పిలుపునిచ్చారు.

## నోరు జారితే ఖబడ్దార్

చెప్పులు అందరికీ ఉంటాయని, తాము వేయించగలమని, కాని, తమ నాయకుడు క్రమశిక్షణతో మెలగాలని దిశా నిర్దేశం చేశారని మంత్రి సవిత తెలిపారు. అందుకే, వాళ్లెంత రెచ్చగొడుతున్నా సంయమనంతో, సంస్కారంతో వ్యవహరిస్తున్నామన్నారు. నోరు ఉంది కదా అని ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించేది లేదంటూ ఖబడ్దార్ అని మంత్రి సవిత హెచ్చరించారు.

ప్రతి గ్రామానికీ రహదారి సౌకర్యం

అంతకుముందు రొద్దం మండలంలో రాచూరు నుంచి జక్కలచెరువు వరకు రూ.85 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును మంత్రి సవిత ప్రారంభించారు.రూ.1.35 కోట్లతో రొద్దం

-- బుచ్చెర్ల రోడ్ నుంచి నారా నాగేపల్లి బీటీ రోడ్డును, రూ.85 లక్షలతో నిర్మించిన బుచ్చెర్ల రోడ్ నుంచి నారా నాగేపల్లి బీసీ రోడ్డను, రూ.99 లక్షలతో నారా నాగే పల్లి నుంచి బుగుడూరు (రాష్ట్ర సరిహద్దు) వరకు నిర్మించిన బీటీ రోడ్డును మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, మాటలు చెప్పడం, విమర్శలు చేయడం తప్ప ప్రజలకు ఉపయోగపడే ఒక్క పని కూడా చేయని గత నాయకులు రొద్దం మండలాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రోడ్ల సమస్యను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే పరిష్కరించామన్నారు. ప్రజలను మభ్యపెట్టి రాజకీయాలు చేసే వారికి అభివృద్ధే తమ సమాధానమన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రి సవిత స్పష్టంచేశారు. బీటీ రోడ్ల ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి సవితకు ఆయా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# ఎన్. టి. ఆర్. భరోసా పెన్షన్ల పంపిణి



పెనమలూరు, మే 1 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలోముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సారథ్యంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం పెనమలూరు మండలం పెనమలూరు గంగూరు గోసాల వణుకూరు పెద్దపులిపాక చోడవరం నిర్వహించడమైనది. పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడే ప్రసాద్ పిలుపుమేరకు పెనమలూరు నియోజకవర్గంలోని పెనమలూరు మండలం గ్రామాల్లో పేదల సేవలో - ఎన్టీఆర్ భరోసా కార్యక్రమంలో పాల్గొని పింఛన్లు ఇవ్వడం జరిగిందన్నారు. కొత్త పెన్షన్ లో పెనమలూరు రూరల్ మండలంలో ఆరు స్పౌజ్ పెన్షన్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో మారుపూడి ధన కోటేశ్వరావు, కోయ ఆనంద ప్రసాద్, సంఘపు రంగారావు, అబ్దుల్ సలాం, అబ్దుల్ గౌస్, దొండపాటి సురేష్, చిగురుపాటి శ్రీనివాస్, గూడవల్లి పూర్ణ, బడుగు సాంబశివరావు ముసునూరు శ్రీనివాస్ ఇర్ఫాన్ భాష, మాబు సుభాని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## పది ఫలితాలలో విజన్ ట్యూషన్ విద్యార్థుల హవా...




యాడికి మే 01 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : ప్రస్తుతం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో విజన్ విద్యాసంస్థలలో ట్యూషన్లకు వెళ్ళిన పదవ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారని విజన్ విద్యాసంస్థల అధినేత విశ్వనాథ్ తెలిపారు. గత 18 సంవత్సరాలనుండి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ ద్వారా వారిలోని నైపుణ్యం ను వెలికి తీస్తూ వారి ఉజ్వల భవిష్యత్ కు పునాది వేస్తున్న విజన్ ట్యూషన్ సెంటర్ నందు ఈ విద్యా సంవత్సరం పది ఫలితాల్లో 584 మార్కులతో అనిల్, 561 మార్కులతో జాహ్నవి, 554 మార్కులతో జ్యోతిక, 548 మార్కులతో తేజ సాయి, 532 మార్కులతో పరీదా, 530మార్కులతో రాజేశ్వరి, 529మార్కులతో షరీఫ్, 527 మార్కులతో మహాగణేష్, 507 మార్కులతో కీర్తన అత్యున్నత ప్రతిభతో తమ సత్తా చాటారు... వీరిని విజన్ ఉపాధ్యాయ బృందం చిరు జ్ఞాపిక లను అందించి అభినందించారు..

## ఎమ్మెల్యే 'బత్తుల బలరామకృష్ణ చేతుల మీద'

**రాజానగరం నియోజకవర్గంలో పెన్షన్ల పండుగ....!**

**- ఉదయం నుండే మొదలైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం రాజానగరం మండలం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన డయాలసిస్ తో బాధపడుతున్న సరళ గంగాభవానికి రూ.10,000 రూపాయలు పెన్షన్ అందజేసారు. అలాగే పలువురికి స్వయంగా పింఛన్ అందజేసి, ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా మీకు మేమున్నాం అంటూ రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ.. మాట్లాడుతూ రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీలో ఏపీ ప్రభుత్వం ఒక పండుగలా నిర్వహిస్తుందని..కొత్తగా పెన్షన్ మంజూరు విధానంలో కీలక మార్పులు తీసుకువచ్చి లబ్దిదారులకు త్వరితగతిన పెన్షన్ అందేలా చేస్తున్నామని.. అంకితభావం, నిబద్ధత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సొంతమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



# ”స్వయం ఉపాధి రంగాల ద్వారా యువతకు విస్తృత ఉపాధి అవకాశాలులి

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి”**



తాడేపల్లిగూడెం మే1 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::; జిల్లాలో స్వయం ఉపాధి, తాపారిశ్రామిక రంగాల అభివృద్ధి ద్వారా యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మరింత మంది యువత వినూత్న ఆలోచనలతో స్వయం ఉపాధి రంగాల్లోకి రావాలని ఆమె పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెం రూరల్ మండలం కొండ్రుప్రోలు గ్రామంలో ఏహెచ్ఐడీఎఫ్ పథకం కింద రూ.6 కోట్ల వ్యయంతో యువ పారిశ్రామికవేత్త తాడిచెర్ల గణేష్ స్థాపించిన "రైజ్ ఇండియా ఫార్మాస్యూటికల్స్" సంస్థను శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సంయుక్తంగా సందర్శించారు. ఈ పరిశ్రమకు భారత ప్రభుత్వం పశుసంవర్ధక మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి ాూ౧×ణఖీ ద్వారా రుణ సహాయం అందించబడింది. పశుపోషణ రంగాన్ని బలోపేతం చేయడం, పశువులకు అవసరమైన ఔషధాల తయారీని ప్రోత్సహించడం ఈ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సందర్శన సందర్భంగా కంపెనీలోని వివిధ విభాగాలను, ఔషధాల తయారీ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. సంస్థ స్థాపనకు దారితీసిన ఆలోచన, ఎదురైన సవాళ్లు, ప్రస్తుతం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలపై యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సంస్థ ద్వారా సుమారు 30 మంది యువతకు ఉపాధి కల్పించడం అభినందనీయమని కొనియాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, పరిశ్రమల స్థాపన ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. యువత ప్రభుత్వ ఉద్యోగాలపై మాత్రమే ఆధారపడకుండా స్వయం ఉపాధి, పారిశ్రామిక రంగాల వైపు దృష్టి సారించాలని సూచించారు. వినూత్న ఆలోచనలు, కృషి, పట్టుదలతో ముందుకు సాగితే విజయాన్ని సాధించవచ్చని తెలిపారు. ఒక పరిశ్రమ స్థాపన ద్వారా వ్యక్తిగతంగా ఎదగడమే కాకుండా, సమాజానికి కూడా ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి చేరుకోవచ్చని చెప్పారు. సమాజం ఆర్థికంగా బలపడాలంటే యువత వ్యాపార రంగాల్లో చైతన్యవంతంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. పరిశ్రమలు స్థాపించాలనుకునే యువ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందని, ముఖ్యంగా ాూ౧×ణఖీ వంటి పథకాల ద్వారా ఆర్థిక సాయం పొందవచ్చని వివరించారు. పశు సంవర్ధక రంగంలో ఆధునిక సాంకేతికత వినియోగం ద్వారా మరిన్ని అవకాశాలను సృష్టించుకోవాలని సూచించారు. అలాగే, ఈ పరిశ్రమకు అవసరమైన అన్ని ప్రభుత్వ సహాయ సహకారాలు అందించనున్నట్లు హామీ ఇచ్చారు. సంస్థ ఉత్పత్తులను వివిధ ఆక్వా ఎగ్జిబిషన్లలో ప్రదర్శించి మార్కెట్ విస్తరణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, డీఆర్డీఏ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఆర్.కోటి లింగరాజు, యువ పారిశ్రామికవేత్త "రైజ్ ఇండియా ఫార్మాస్యూటికల్స్" సంస్థ యజమాని తాడిచెర్ల గణేష్, పరిశ్రమల శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపనలో

**ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి**

**ఆలయంలో ప్రత్యేక పూజలు అమ్మవారి ఆశీస్సులు ప్రజల పై ఉండాలని ఆకాంక్ష**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 01 నేటి శుభోదయ :నిజామాబాద్ రూరల్ మండలం మాధవ్ నగర్ (పాండ్రా) లో గౌడ సంఘం,గ్రామస్తుల సహకారంతో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు.ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ నిర్మాణంలో కృషి చేసిన గౌడ సంఘం,గ్రామస్తులను అభినందించారు.ప్రజలంతా ఐక్యంగా ఉంటూ..జీవితంలో ఆధ్యాత్మిక భావనను అలవరుచుకోవాలని తెలిపారు.అమ్మవారి ఆశీస్సులు ప్రజల పై ఉండాలని,నియోజవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.అటు ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేను ఘనంగా స్వాగతం పలికారు.ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యేను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయరెడ్డి, మోపాల్ సాయరెడ్డి, ఉమ్మాజి నరేష్, తరుణ్, మునిపల్లి సాయి రెడ్డి,ఫిషరీస్ శ్రీనివాస్,ఆకాశ్ రెడ్డి,గ్రామ గౌడ సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు యాదగిరి గౌడ్,వేణు గౌడ్,బాల్ రాజ్ గౌడ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## - ఎరుపెక్కిన ఎదులాపురం- వరంగల్ క్రాస్ రోడ్డులో జెండాను ఆవిష్కరించిన సిపిఐ జాతీయ నాయకుడు నారాయణ



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఖమ్మం రూరల్ మండలంలోని ఎదులాపురం మున్సిపాలిటీ 141 వ (అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం) మే డే సందర్భంగా శుక్రవారం ఎర్రజెండాలతో ఎరుపెక్కింది. ఇక్కడి సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో భాగంగా తొలుత 28వ వార్డులోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల దండి భాస్కర్ సర్కిల్ పైలాన్ వద్ద ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని సిపిఐ జాతీయ నాయకుడు కే. నారాయణ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చికాగో నగరంలో కార్మికుల పోరాటాలకు చిహ్నంగా ఎర్రజెండా అవతరించిందని, అప్పటి నుంచి నేటి వరకు కార్మిక హక్కుల కోసం ఇది ప్రేరణగా నిలుస్తోందన్నారు. మే డే కార్మికుల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటూ కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. వరంగల్ క్రాస్ రోడ్డులో ప్రారంభమైన ర్యాలీ శ్రీరామ్నగర్, మారుతీనగర్, ఆదిత్యనగర్, ఎదులాపురం మీదుగా సత్యనారాయణపురం చేరుకుని, అక్కడి నుంచి ఇందిరమ్మ కాలనీ మీదుగా చిన్న తండా వద్ద ముగిసింది.చిన్న తండాలో ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆవిష్కరించారు. అలాగే పలు కూడలిలో ఏర్పాటు చేసిన జండాలను పలువురు నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, మిడకంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు బానోతు రామ్ కోటి, చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, ఐ ఏ ఎల్ జాతీయ సమితి సభ్యుడు ఓరుగంటి శేషగిరి, కౌన్సిలర్లు దండి రంగారావు, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, దండి శ్రీజ,28, 29, 30, 32, 25 డివిజన్ల సిపిఐ సెక్రటరీలు వెంపటి రాము, లగిశెట్టి రమేష్, బియ్యాల రాజు, నాగరాజు, మున్సిపాలిటీ నాయకులు, ఏఐవైఎఫ్ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 2025-26 SSC ఫలితాలలో అభినవ్ ప్రభంజనం

## 45/45 100% రిజల్ట్స్‌తో అభినవ్

### అత్యధిక మార్కులు సాధించిన మా అభినవ్ ఆణిముత్యాలు



577/600
జి.విశ్వతేజ
H.T.No: 2631106126



576/600
కె.అంజని
H.T.No: 2631105878



575/600
యం.చరిత
H.T.No: 2631106212

అడ్మిషన్లు ప్రారంభమైనవి

మంచి హాస్టల్ వసతి కలదు

బస్సు సౌకర్యం కలదు

P.V. రమణ
కరస్పాండెంట్



# అభినవ్ హైస్కూల్

(తెలంగాణ ప్రభుత్వముచే గుర్తించబడినది)

నర్సరీ నుండి 10వ తరగతి వరకు (ఇంగ్లీష్ మీడియం)

పంపింగ్‌వెల్ రోడ్, ఖమ్మం, Cell : 7569845563, 9949979779


NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .